తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
31 అక్టోబర్ 2025
Follow :





## టౌన్ ప్లానింగ్ అధికారుల

# ఆయా రాం గయా రాం

### అడ్డగోలుగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు

- అరికట్టలేకపోతున్న అధికారులు
- జంట సర్కిల్ టౌన్ ప్లానింగ్‌లో అసమర్ధ అధికారులు
- విధులు మరిచారా,వీలైనంత రాబట్టారా..
- ప్రమాదాలు జరిగితే గాని స్పందించారుగా..

**కూకట్‌పల్లి, అక్టోబర్ 30(జనంసాక్షి):**
కూకట్ పల్లి, మూసాపేట్ టౌన్ ప్లానింగ్ జంట సర్కిల్‌లో అధికారుల పని తీరు ఆయా రాం గయా రాం అన్నట్టుగా కనబడుతుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ నిర్మాణాల విషయంలో రోజుకో చట్టం తెచ్చి మచ్చలేని రాష్ట్రంగా తెలంగాణను మార్చే ప్రయత్నం లో అధికారులకు కొన్ని బాధ్యతలను అప్పజెప్పి పని చేయమంటే కూకట్‌పల్లి టౌన్, మూసాపేట్ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం మాకేం పట్టదు అన్నట్టు వ్యవహరిస్తున్నారు. ఒక్కటి కాదు రెండు వందల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ఈ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం నియంత్రించక పోగా అట్టి అక్రమ నిర్మాణాలను ప్రొస్తహించడం సిగ్గుచేటు..వీరి పని తీరుకి నిదర్శనం హైదర్ నగర్ డివిజన్ తులసినగర్ లో పాత భవనం పై అదనంగా రెండు అంతస్తులు ఎలాంటి అనుమతులు దర్జాగా రెడీ అవుతున్న అక్రమ నిర్మాణం, నిభందనలకు విరుద్దంగా నిర్మితమౌతున్న భగతసింగ్ నగర్ పేస్ 2లో ప్లాట్ నంబర్ 1031, ఎస్ఎస్ కాలనీ ప్లాట్ నంబర్ 145 ఇవి శాంపిల్స్, తులసి నగర్ కమాన్ పక్కన ప్లాట్ నెంబర్ 8, అడ్డగుట్ట ప్లాట్ నెంబర్ 09, భగత్ సింగ్ నగర్ ప్లాట్ నెంబర్ 1019, మాత్రమే ఇంకా ఎన్నో జరుగుతున్నాయి. అయినా టౌన్ ప్లానింగ్ అధికారులు విధులు మరిచారా అక్రమ నిర్మాణదారుల వద్ద వీలైనంత రాబట్టుకొని.. సైలెంట్ అయిపోయారా అని జనాల అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మొతాదుకి మించి, నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలు కులి ఎన్నో ప్రమాదాలు జరుగుతుంటే ఈ అధికారుల ధన దాహానికి మాత్రం అవేమి పట్టనట్టు వ్యవహరించడం అక్రమ నిర్మణాలపై చర్యలు తీసుకోక పోగా వారి కి ఉచిత సలహాలు ఇచ్చి ప్రోత్సహించడం సిగ్గు చేటు.అధికారులు ఇంకా ఎంతకు దిగజారుతారో చూద్దాం అంటూ, పై అధికారులు కింది స్థాయి అధికారులు చెప్పిన మాటలు విని వారు పర్యవేక్షణ నిర్వహించక పోవడం అధికారుల తీరు పై జనాలు అసహనం వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా పై స్థాయి అధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే అట్టి అక్రమ నిర్మాణాలపై, నిర్మాణదారులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటే వ్యవస్థ పై ఉన్న నమ్మకం పోకుండా కాపాడిన వారు అవుతారు.





# జారిపడ్డ భారీ బండరాయి

- జీహెచ్ఎంసీ ట్రాలీ నుజ్జునుజ్జు
- తప్పిన పెను ప్రమాదం.. ఊపిరి పీల్చుకున్న జనం
- జీహెచ్ఎంసీతో కలసి తొలగించిన హైడ్రా

**మల్కాజిగిరి, అక్టోబర్ 30 (జనంసాక్షి) :**
గుట్ట పైనుంచి ఊహించని విధంగా పెద్ద బండరాయి ఉదయం 11 గంటల ప్రాంతంలో పడింది. అదృష్ట వశాత్తూ ఆ సమయంలో జన సంచారం లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. విషయాన్ని తెలుసుకున్న హైడ్రా డీఆర్ఎఫ్, జీహెచ్ ఎంసీ సిబ్బందితో కలసి బండరాయిని ముక్కలు చేసి పక్కకు తొలగించింది. బుధవారం ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు ఈదురుగాలులతో కూడిన జల్లులు కురుస్తుండడంతో ఈ బండ రాయి కింద మట్టి కరిగి జారి పడి ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.

మల్కాజిగిరి గౌతమ్ నగర్ లో మల్లికార్జున నగర్లో ఈ ప్రమాదం జరిగింది. పైనుంచి బండరాయి పడడంతో కిందనే పార్కు చేసి ఉన్న చెత్త తరలించే జీహెచ్ఎంసీ ట్రాలీ నుజ్జయ్యింది. గతంలో యిక్కడ బండరాళ్లు పడిన ఘటనలు కూడా ఉన్నాయి. చెత్త సేకరించిన వారు ప్రమాదకరంగా యిదే గుట్టపై తాత్కాలికంగా నివాసాలు ఏర్పాటు చేసుకుని వుండగా ప్రమాదాన్ని ముందే ఊహించిన హైడ్రా వాటిని ఈ ఏడాది జూలైలో ఖాళీ చేయించింది. లేని పక్షంలో పెను ప్రమాదం జరిగి ఉండేదని స్థానికులు చెబుతున్నారు. అలాగే ఇక్కడ ప్రతి శనివారం సంత కూడా జరుగుతుందని స్థానికులు చెబుతున్నారు. గురువారం ఉదయం 11 గంటల కు పడిన బండ రాయిని జీహెచ్ఎంసీతో కలిసి హైడ్రా డీఆర్ఎఫ్ సిబ్బంది రాత్రి 9.30 గంటలకు తొలగించారు.



# హలో దళిత- ఛలో హైదరాబాద్

- నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపు...
- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ

లోపలి పేజీలో



## నూతన సిసి రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, అక్టోబర్ 30 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ లోని సిద్ధి వినాయక కాలనీలో నూతన సిసి రోడ్ల నిర్మాణ పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అధికారు లతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణం లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని అన్నారు. రాబోవు కాలం లో కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని వారు అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో డిఈ దామోదర్, ఏఈ హేము నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, కాలనీ అధ్యక్షులు నాని, డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు అఖిల్, పాల్గొన్నారు.

## నేటి పిల్లలకు ఆదర్శం రేగళ్ల కరణ్ తేజ రెడ్డి



**కాప్రా అక్టోబర్ 30 (జనంసాక్షి) :** నేటి పిల్లలకు ఆదర్శం రేగళ్ల కరణ్ తేజ రెడ్డి. కాప్రా డివిజ0న్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి,చిన్న కుమారుడు రేగళ్ల కరణ్ తేజ రెడ్డి, బుధవారం రాత్రి ఘనంగా పుట్టినరోజులు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆదర్శ వృద్ధ అనాధాశ్రమంలో పుట్టినరోజు జరుపుకున్నారు. అనంతరం రేగళ్ల సతీష్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు చిన్నప్పటినుండి, చదువుతోపాటు, సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్క తల్లి దండ్రు పిల్లలకు సేవ దృక్పథం నేర్పించాలని, ద్వారా సమాజానికి ఎంతో సేవ చేసిన వారు అవుతారని అన్నారు . రేగళ్ల కరణ్ తేజ రెడ్డి పెద్దవారి ఆశీస్సులు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బాల్ రెడ్డి,మన స్నేహం ప్రతిని ధులు పాల్గొన్నారు.

## దర్గా గంధోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయండి

### మైనారిటీ నాయకులు ఎస్ఎం. గౌసన్



**కొడంగల్, అక్టోబర్ 30 (జనంసాక్షి):** కొడంగల్ పట్టణంలో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల అనంతరం మధ్యాహ్నం మహిబూ సుభానీ దర్గా గంధో త్సవం నిర్వహిస్తున్నట్లు మైనారిటీ నాయకులు ఎస్ఎం. గౌసన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు జామేమసీద్ నుంచి కొడంగల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలోని మహిబూబు సుభానీ దర్గా వరకు ర్యాలీ నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనం తరం సాయంత్రం దర్గా దగ్గర అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.అదే విధంగా శనివారం ఉదయం జామే మసీద్ లో అన్నదానం ఉంటుందని తెలిపారు. గందోత్సవ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



**బొంరాస్ పేట,అక్టోబర్ 30 (జనంసాక్షి):** బొంరాస్ పేట పోలీస్ స్టేషన్లో వివాహిత స్త్రీని ప్రలోభ పెట్టిన కేసులో కడప జిల్లా బంగంపల్లి గ్రామానికి చెందిన కొత్త వెంకటేష్ పై 2015లో కేసు నమోదు కావడం జరిగిందని ఎస్ఐ బాల వెంకట రమణ తెలిపారు.కేసు విచారణలో ఉండగా నింది తుడు కోర్టుకు హాజరు కావడం లేదని కోడంగల్ మున్సిఫ్ కోర్టు పరారీలో ఉన్నట్లు పరిగణించడం జరిగిందన్నారు.వెంకటేష్ ఆచూకీ తెలిసినవారు పోలీస్ స్టేషన్లో,మొబైల్ నెం.8712670047 ను సంప్రదించాలన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారంలో భాగంగా రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరం



**ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 30 (జనంసాక్షి):** రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో పోలీస్ అమర వీరుల సంస్మరణ వారం అక్టోబర్ 21 నుండి 31 వరకు నిర్వహించుకున్న సందర్భంగా విధినిర్వహణలో అసువులుబాసిన పోలీస్ అమర వీరుల త్యాగాలకు నివాళిగా, అలాగే సమాజ సేవకు అంకితమైన ఒక మహత్తర కార్యక్రమం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో మహేశ్వరం డీసిపీ సునీత రెడ్డి, ఏసీపీ కెపివీ రాజు స్వీయ పర్యవేక్షణలో సమీపం లోని వైష్ణవి గార్డెన్స్‌లో గురువారం మేఘా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. గురు నానక్ విద్య సంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయ రవీందర్ సింగ్ కోహ్లీ మూడవ వర్ధంతిని పురస్కరించుకుని, పెద్ద సంఖ్యలో విద్యార్థులు సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా గురు నానక్ యూనివర్సిటీ వైస్ చైర్మన్ మరియు ఛాన్సలర్ గగన్ డీప్ సింగ్ కోహ్లీ, మేనేజింగ్ డైరెక్టర్ మరియు వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్.ఎస్. సైనీ తమ సందేశంలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఇలాంటి మానవతా దృక్పథం ఉన్నటువంటి కార్యక్రమంలో తమను కూడా భాగస్వామ్యం అవడానికి ఇచ్చిన అద్భుతమైన అవకాశానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ పోలీస్తె అధికారులకు కృతజ్ఞతలు తెలియచేస్తూ ఈ సత్కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన విద్యార్థులు, సిబ్బందిని అభినందించి వారి సేవా భావాన్ని ప్రశంసించారు.

## బొడ్రాయి పూనఃప్రతిష్ఠకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాలే యాదయ్య


- ఉమ్మెత్తల పీఠాధిపతి రాకమచర్ల వెంకట దాసు



**నవాబు పేట్ అక్టోబర్ 30 (జనంసాక్షి):** నవాబ్ పేట్ మండ పరిధిలోని చిట్టిగిద్ద గ్రామంలో శ్రీశ్రీశ్రీ దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మరియు గ్రామ నాభిశిల బొడ్రాయి పునః ప్రతిష్టాపన మహెూత్సవంలో పాల్గొని, స్వామి వార్లను దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... శ్రీశ్రీశ్రీ దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మరియు గ్రామ నాభిశిల బొడ్రాయి పునః ప్రతిష్టాపన మహెూత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. నబీశీల బొడ్రాయి ప్రతిష్టాపనకు ఉమ్మెత్తల రాకమచర్ల పీఠాధిపతి వెంకట దాసు హాజరయ్యి స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించి అలంకరణ, ధర్మనసం, అర్చనలు, తీర్థ ప్రసాద వితరణ, స్థాపితం మంట ఆరాధన, స్వస్తి పుణ్య వాహనము, గ్రామ దేవత, ఆరాధన, యాగశాల ప్రవేశం, లక్ష్మి గణపతి ఆహ్వానము, కార్యక్రమంలో గ్రామస్తులందరూ హాజరయ్యి పూజలు నిర్వహించినారు , గ్రామమంతా అంగరంగ వైభవంగా, డప్పుల దరువులతో, బ్యాండు డీజే లతో, ఆడబిడ్డల బతుకమ్మ ఆటలు గ్రామస్తులందరూ ఎంతో ఆనందంగా పాల్గొని దిగ్విజయం చేశారు, గత మూడు రోజుల నుండి గ్రామంలో హనుమాన్ టెంపుల్ దగ్గర అన్నదాన కార్యక్రమాన్ని కార్యక్రమాన్నిఉదయం 12 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు నిర్వహించినారు.గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులు ఆత్మ బంధువులు భోజనలు చేశారు. అర్చకులు రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా పూజ కార్యక్రమాలు ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పిఏసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ లలిత సుధాకర్ రెడ్డి, రామ్ రెడ్డి, ఎల్లకొండ అనంతయ్య, గణపురంపద్మారావు, బందే గౌడు , మాజీ ఉపసర్పంచ్ రమేష్, దయాకర్ రెడ్డి శాంతి కుమార్, కిష్టయ్య, నారాయణ, మాజీ ఎంపీటీసీలు, మాజీ పంచాయతీ వార్డు మెంబర్లు కులమతాలకు అతీతంగా గ్రామస్తులందరూ హనుమాన్మందిరం కమిటీ సభ్యులు గ్రామ ప్రజాప్రతినిధులు, భక్తులు మరియు గ్రామ పెద్దలు, అమ్మలు అక్కలు యువజన సంఘాల నాయకులు పాల్గొని రాకమచర్ల భజన కార్యక్రమాలు నిర్వహించారు చిటిగిద్దా, నవాబుపేట్, మీనపల్లి, పులు మామిడి, ఎత్రాజ్పల్లి, అర్కతల, కేశవపల్లి గ్రామాల నుండి హాజరై భజన కీర్తనలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి ప్రజలు హాజరై పూజలు నిర్వహించినారు. కార్యక్రమంలో గ్రామస్తులందరూ పాల్గొని మూడు రోజులు ఘనంగా నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేత

**యాచారం, అక్టోబర్ 30 (జనంసాక్షి):** రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తిని బియన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి పరామర్శించి సాయం అందించారు. మేడిపల్లి నక్కర్తకు చెందిన గేరె విగ్నేష్ సెంట్రింగ్ పని చేసుకుని జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే ఈ క్రమంలో గత మూడు రోజుల క్రితం నగరంలో పనిచేస్తుండగా మూడవ అంతస్థ నుంచి ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో కాళ్లు విరిగిపోయాయి. దీంతో విషయం తెలుసుకున్న శేఖర్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విగ్నేష్ ను గురువారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆపదలో అధైర్య పడవద్దని ధైర్యపరిచారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం రూ. 15 వేల ఆర్థిక సహాయం కుటుంబీకులకు అందజేశారు. త్వరలోనే కోలుకునేలా మెరుగైన వైద్యం అందించాలని శేఖర్ రెడ్డి డాక్టర్లను కోరారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవడంలో ఎప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముచ్చర్ల సంపత్, కుటుంబీకులు ఉన్నారు.



## జీఎంఆర్ ఏరో టెక్నిక్ ఆర్‌హెచ్ ఏరో వ్యూహాత్మక భాగస్వామ్యం




**రాజేంద్రనగర్, అక్టోబర్30, (జనంసాక్షి):** జీఎంఆర్ ఏరో టెక్నిక్‌కు చెందిన జీఎంఆర్ స్కూల్ ఆఫ్ ఏవియేషన్ ప్రపంచవ్యాప్తంగా ఓఇఎం లైసెన్స్‌డ్ టూలింగ్, గ్రౌండ్ సపోర్ట్ ఎక్విప్‌మెంట్ సేవలలో అగ్రగామి ఆర్‌హెచ్ ఏరో సంస్థలు భారతదేశంలో టూలింగ్ ట్రైనింగ్ నైపుణ్యాభివృద్ధి కోసం వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. ఈ భాగస్వామ్యం ద్వారా టూలింగ్ ఆపరేషన్, రిపేర్, మెయింటెనెన్స్‌పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు రూపొందించి, వాటిని జీఎంఆర్ స్కూల్ ఆఫ్ ఏవియేషన్ ద్వారా అందించనున్నారు. జీఎంఆర్ ఏరో టెక్నిక్ అధ్యక్షుడు అశోక్ గోపినాథ్ మాట్లాడుతూ, ఈ ఒప్పందం భారతీయ విమానయాన విద్యను అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లడమే లక్ష్యమని తెలిపారు.ఆర్‌హెచ్ ఏరో అధ్యక్షుడు ఆంథనీ టర్నర్ మాట్లాడుతూ, “భారత వైమానిక రంగ అభివృద్ధికి నైపుణ్యాభివృద్ధి కీలకం. ‘మేక్ ఇన్ ఇండియా’ దృష్టికి ఇది తోడ్పడుతుంది” అన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా ఏవియేషన్ పరిశ్రమకు అవసరమైన నైపుణ్య సిబ్బందిని తీర్చిదిద్దడమే కాకుండా, భారతదేశాన్ని గ్లోబల్ ఏవియేషన్ హబ్‌గా అభివృద్ధి చేయడంలో సహకారం అందించనుంది.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా హైబిజ్ వన్ నూతన కార్యాలయం ప్రారంభం

**ఖైరతాబాద్, అక్టోబర్ 30 (జనంసాక్షి) :** ప్రీమియం ఈవెంట్ మేనేజ్‌మెంట్, బ్రాండ్ అనుభవ సంస్థ అయిన హైబిజ్ వన్, జూబ్లీహిల్స్ రోడ్ నెం.36 తన కొత్త కార్పొరేట్ కార్యాలయాన్ని కేంద్ర బొగ్గు గనుల శాఖా మంత్రి జి.కిషన్ రెడ్డి చేతులు మీదుగా ఈ ప్రారంభించినట్లు సంస్థ వ్యవస్థాపకురాలు, ఎండీ డా.సంధ్యా రాణి, సంస్థ ఛైర్మన్ రవి ఓబ్రిస్ గురు వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భం గా మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ సుదీర్ఘ అనుభ వంతో హైబిజ్ వన్ సంస్థ స్థాపించిన యాజమాన్యా న్ని అభినందించారు. హైబిజ్ వన్ ప్రయాణంలో నూతన శిఖరాలను అధిరోహించాలని కోరారు. డా.సంధ్యా రాణి మాట్లాడుతూ హైబిజ్ వన్, కార్పొరేట్, గవర్నమెంట్, లైఫ్‌స్టైల్ విభాగాలలో ఎండ్-టు-ఎండ్ ఈవెంట్ మేనేజ్‌మెంట్ పరిష్కా రాలను అందించే ప్రముఖ సంస్థ అని తెలిపారు. రవి ఓబ్రిస్ మాట్లాడుతూ సమావేశాలు, బ్రాండ్ లాంచ్‌లు, అవార్డు వేడుకల నుంచి పెద్ద ఎత్తున పబ్లిక్ ఈవెంట్‌ల వరకు అన్ని కార్యక్రమాలను హైబిజ్ వన్ అద్భుతంగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హైబిజ్ టీవీ వ్యవస్థా పకులు, ఎండీ మాడిశెట్టి రాజగోపాల్, భారతీ సిమెంట్స్ మార్కెంటింగ్ డైరెక్టర్



ఎం.రవీందర్ రెడ్డి, ఏఆర్‌కు గ్రూప్ సీఎండీ రామ్‌రెడ్డి, బొలినేని గ్రూప్ వ్యవస్థాప కులు బొలినేని శీనయ్య, శ్రీచక్ర మిల్క్ ఎండీ చేపూ రి రావ్ మల్లికార్జున, ఎల్లారెడ్డి గూడ మాజీ ఎమ్మెల్యే సురేందర్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎంసిపల్లి నూతన తహసీల్దార్ సుచరితకు శుభాకాంక్షలు తెల్పిన నాయకులు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** మూడుచింతల పల్లి నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన సుచరితకు లక్ష్మపూర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు క్యాతం మధు క్రిష్ణ, నాయకులు శ్రీనివాస్ చారి, భాస్కర్‌లు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## సహాయం చేయడం మానసిక సంతృప్తిని కలిగిస్తుంది

### హెల్పింగ్ హార్ట్ సొసైటీ అధ్యక్షులు విజయకుమార్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 30 (జనంసాక్షి) :** తోటి వారికి సహాయం చేయడం వలన మానసిక సంతృప్తిని కలిగిస్తుందని హెల్పింగ్ హార్ట్ సొసైటీ అధ్యక్షులు తోటే విజయ్ కుమార్ అన్నారు. జగద్గిరి గుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుమ్ నగర్ హెల్పింగ్ హార్ట్ సొసైటీ కార్యాలయంలో సంఘ సేవకురాలు శారదా రెడ్డి మతిస్థిమితం లేని ఒక బాలు ని తల్లిదండ్రులకు డైపర్స్ తో పాటు నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ సం దర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ ప్రార్థించే పెదాల కన్నా సహాయం చేసే చేతులు ఎంత గొప్పవి అన్నారు. ఎవరైనా దాతలు స్వచ్ఛంద సేవా సంస్థలకు విరాళా లు అందించేవారు తన నెంబరు 9849710266 ను సంప్రదించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అనంతరం సంఘ సేవకురాలు శారదా రెడ్డి మాట్లాడుతు సహాయం అనేది తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కోశాది, కారి దేవి, సంఘం సభ్యులు బాలుని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు వార్షిక ఫీజు చెల్లింపు

### హార్ట్‌టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో



**మొయినాబాద్ అక్టోబర్ 30 (జనంసాక్షి) :** హార్ట్‌టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో పదవ తరగతి విద్యార్థులకు వార్షిక ఫీజు చెల్లించారు. మొయినాబాద్ మండల పరిధిలోని అందాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 27 మంది పదోవ తరగతి విద్యార్థులకు 3375 రూపాయల వార్షిక ఫీజు బి.సుచిత్ర విద్యుత్ శాఖ వారి సహకారంతో 2025-26 విద్యా సంవత్సరానికి వార్షిక ఫీజు చెల్లించారని ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడు తూ.. విద్యుత్ శాఖలో పని చేస్తున్న ముగ్గురు దాతలు సామాజిక బాధ్యతగా గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కొన్ని సంవత్సరాల నుంచి విద్యార్థులకు పుస్తకాలు వార్షిక ఫీజు తోపాటు పరీక్ష సామాగ్రిని ప్రతి సంవత్సరం విద్యార్థులకు సమకూరుస్తున్నారని అన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు, ట్రస్టు తరపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్ట్ మూడే లక్ష్మీదేవి, ప్రధానోపాధ్యాయులు కల్పన, ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఉమను సన్మానించిన బీజేపీ నాయకులు



**కేశంపేట, అక్టోబర్ 30 (జనంసాక్షి) :** మండల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వ హిస్తున్న కానిస్టేబుల్ ఉమ గ్రూప్- 2కు ఎంపిక అయ్యారు. త్వరలో సెక్రెటరీయేట్ లో విధులు నిర్వహించబోతున్నారు. ఈ సందర్భంగా మండల బిజెపి నాయకులు పోలీస్ స్టేషన్ ఆవరణలో కానిస్టేబుల్ ఉమను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. శాలువాతో ఆమెను సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిజెపి యువ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ. కానిస్టేబుల్ ఉమ పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూనే గ్రూప్-2 కు ఎంపిక అవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. ఆమె భవిష్య త్తులో మరిన్ని ఉన్నత పదవులను పొంది ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కల్వకోలు బిజెపి కౌన్సిల్ సభ్యులు కంచుకోట మహేష్, పిప్పళ్ళ నరేందర్ పాల్గొన్నారు.

## అన్ని దానాలకంటే రక్తదానం గొప్పది

## మహేశ్వరం జోన్ డీసీపీ సునీత రెడ్డి



**మహేశ్వరం,అక్టోబర్ 30 (జనంసాక్షి):** అన్ని దానాలకంటే రక్తదానం చాలా గొప్పదాన్ని మహేశ్వరం జోన్ డీసీపీ సునీత రెడ్డి అన్నారు.పోలీసు అమర వీరుల దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం మహేశ్వరం మండల కేంద్రంలోని శివగంగ ఆలయ ప్రాంగణంలో మహేశ్వరం పోలీసులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.రక్తదాన శిబిరంలో మహేశ్వరం మండలం లోని పలు గ్రామాలకు చెందిన 300 మంది రక్తదానం చేశారు.ఈ కార్యక్ర మంలో మహేశ్వరం ఏసీపీ జానకి రెడ్డి,సీఐలు వెంకటేశ్వర్లు,సీతారాం, రాఘ వేందర్ రెడ్డి, సుధాకర్,పోలీసు సిబ్బంది,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రేగడి మైలారంలో ఊబికి వచ్చిన జలధార

### గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన రైతు అంజిలప్ప



**బొంరాస్ పేట, అక్టోబర్ 30 (జనంసాక్షి):** ప్రకృతి వైపరీత్యం భూగర్భ జలాల నీటిమట్టం పెరిగి బోరు బావి నుంచి నీరు ఉబికి వస్తున్న వింత సంఘటన బొంరాస్‌పేట మండలం రేగడి మైలారం గ్రామంలోని రైతు అంజిలప్ప పొలం లో గురువారం కనిపించింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బోరు మోట రు ఆన్ చేయకుండానే జలధార ఉబికి రావడంతో రైతు ఆశ్చర్యానికి గుర య్యాడు. అనంతరం గంగమ్మ తల్లికి పూజలు చేశాడు.

## మాతృక మాస పత్రిక రాష్ట్ర స్థాయి కార్యశాలను జయప్రదం చేయండి

### పి ఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు జి.అనసూయ



**హయత్ నగర్, అక్టోబర్ 30 (జనంసాక్షి):** ప్రగతిశీల మహిళా సం ఘం, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రెండు రాష్ట్రాల అధికారిక మాస పత్రిక మాతృక రాష్ట్ర స్థాయి కార్యశాల రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీం పట్నం, సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహి స్తున్నామని పిఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు జి అనసూయ, హైదరాబాద్, రంగారెడ్డి ఉ మ్మడి జిల్లా అధ్యక్షులు టి.ప్రేమలత లు తెలి యజేశారు. నవంబర్ 1,2 2025 తేదీలలో ఉదయం 10.00 నుం డి సా.5.00 వరకు నిర్వహిస్తున్నామని, పాఠకులు, రచయితలు, అభి మానులు, శ్రేయోభి లాషులు అందరూ హాజరు కావాలని కోరారు.

## బాతుల, కుమ్మరి కుంట అలుగు వద్ద చెత్తా, చెదారం తొలగింపు



**హయత్ నగర్, అక్టోబర్ 30 (జనంసాక్షి):** హయత్ నగర్ లో ఉన్నటు వంటి కుమ్మరి కుంట చెరువు నిండి బాతుల చెరువులోకి వెళ్ళే విధం గా ఉన్నటువంటి తూము వద్ద చెట్లు, చెత్తా, చెదారం చేరి నీరు వెళ్లకు ండా అడ్డుగా ఉండడంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సూచన మేరకు సంబంధిత హైడ్రా, డిఆర్ఎఫ్ సిబ్బంది తూము వద్ద ఉన్న చెట్లను, చెత్తా, చెదారాన్ని తొలగించారు. బాతుల చెరువు అలుగు వద్ద రోడ్డుపై నీరు ప్రవహిస్తూ వాహనదారులకు ప్రమా దకరంగా మారడంతో అలుగు వద్ద ఉన్న వరద నీరు పైప్ లైన్ లోకి వెళ్లే విధంగా మరలించారని వారు తెలిపారు.

## నియోజకవర్గంలోని వివిధ వివాహ శుభకార్యాలకు హాజరైన నర్సారెడ్డి భూపతి రెడ్డి

**నిజాంపేట్ అక్టోబర్ 30 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో గురువారం వివిధ వివాహ శుభకార్యాలకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దిల యాదిరెడ్డి, ఓబిసి రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ భరత్ గౌడ్, దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సురేష్ పాల్గొన్నారు.



## వర్షాల వల్ల పాడైపోయిన పంట చేతుకు వచ్చేలా రైతుకు సూచన : మండల వ్యవసాయ అధికారి

### పాలు పోసుకునే దశలో ఉన్న వరి రకాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు




**జిల్లేడు చౌదరిగుడా (జనంసాక్షి) :** వర్షాల వల్ల వరి చెల్లు నేలకు వంగడం జరిగింది దీని వలన రైతు ఆందోళన చెందడం వలన రైతులకు మండల వ్యవసాయ అధికారి తగు సూచనలు ఇస్తున్నారు పాడైపోయిన పంటను చేతుకు వచ్చేలా తగు జాగ్రత్తలు పాటించాలని రైతులకు సూచించారు ముఖ్యంగా పొలంలో నిలిచి ఉన్న నీటిని అంతర్గత కాలువ ద్వారా బయటికి పంపియ్యాలి అవకాశాన్ని బట్టి నేలకు ఒరిగిన ని పైకి లేపి పట్టుకోవాలి పడిపోయిన పంట్ట నిలిచి ఉన్న పొలాల్లో గింజ రంగు మారటం, మణి పండు తెగులు రావటానికి అవకాశం ఉంటుంది కనుక తెగులు నివారించడానికి ఎకరానికి 200 ఎల్ ప్రొపికోనజోల్ పిచ్చుకారి చేయాలి.

**గింజ గటిపడే దశలో ఉన్న వరి రకాలు..**

నిరంతర వర్షాల వల్ల గింజల్లో ద్రవస్థ తొలగి నిలబడి ఉన్న పడిపోయిఉన్న పొలాలలో మొలక వచ్చే అవకాశం ఉంది. కోత దశలో ఉన్న పంట నిలిచిన, పడిపోయిఉన్న పంటలో కంకిలో మొలకలు కనబడితే నిలిచిన నీటిని బయటికి తీసిన తర్వాత ఐదు శాతం ఉప్పు ద్రవణం లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి. ఇలా చేస్తే మొలకెత్తడాన్ని రంగు మారటాని తగ్గిస్తుందని మండల వ్యవసాయ అధికారి రాజేందర్ రెడ్డి సూచించడం జరిగింది.

## ప్రింటింగ్ రంగంలో ముందడుగు నిధి గ్రాఫిక్స్




**బోడుప్పల్ అక్టోబర్ 30 (జనంసాక్షి) :** ప్రింటింగ్ రంగంలో మరో ముందడుగు వేసిన నిధి గ్రాఫిక్స్ ప్రింటింగ్ సంస్థ ఆధునిక సాంకేతికతతో వినూత్న మిషనరీలను ప్రవేశపెట్టింది. సమాజంలో పెరుగుతున్న ప్రింటింగ్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని సంస్థ ఆధునిక పరికరాలతో అత్యుత్తమ సేవలను ప్రారంభించింది. ప్రింటింగ్ రంగంలో అనుభవం కలిగిన నిధి గ్రాఫిక్స్ ఎండీ దావుల గణేశ్ పటేల్ తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ సంస్థలో ఇప్పుడు ఫ్లెక్సీలు, విజిటింగ్ కార్డులు, బిల్లుబుక్స్, మూమెంటమ్ షీల్డ్స్, ఇన్విటేషన్ కార్డులు, ఐడి కార్డులు, మెను కార్డులు, లెటర్ హెడ్స్, బ్రోషర్స్, స్టిక్కర్స్, మెడల్స్, రబ్బర్ స్టాంప్స్, వెడ్డింగ్ కార్డులు, పాంప్లెట్స్ వంటి అన్ని రకాల ప్రింటింగ్ సేవలు లభ్యమ వుతున్నాయని చెప్పారు. సంస్థ ఉప్పల్ డిపో వద్ద సేఫ్ హాస్పిటల్ సమీపంలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆసక్తి గల వారు మరిన్ని వివరాల కోసం 85010 52649, 7989820368 నంబర్లను సంప్రదించవచ్చు.

## పౌర హక్కులకు భంగం కలిగించొద్దు

**మర్పల్లి అక్టోబర్ 30 (జనంసాక్షి):** పౌరహక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు గ్రామస్తులు అందరూ సహకరించాలని మర్పల్లి ఎస్ఐ రవూఫ్, సిరిపురం హాస్టల్ సంక్షేమ అధికారి తుల్జారాం గౌడ్ అన్నారు. గురువారం మండలం పరిధిలోని సిరిపురం గ్రామం నల్ల పోచమ్మ గుడి దగ్గర పౌర హక్కులపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేబర్ చట్టం బాల్య వివాహాలు నిరోధక చట్టం వంటి వాటిపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. 18 ఏండ్ల లోపు పిల్లలందరినీ చదివించాలని సూచించారు. పిల్లలు పనిలో పెట్టుకుంటే వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయన్నారు. బాల్య వివాహాల చట్టం గురించి వివరిస్తూ బాలికలకు 18 ఏళ్లు నిండిన తర్వాతనే పెళ్లిళ్లు చేయాలని ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామ కార్యదర్శి మహేష్ గౌడ్, సిరిపురం అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు నర్సింలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నవంబర్ ఒకటి నుంచి మూడవ తేదీ వరకు ఎన్టీఆర్ విద్యాసంస్థల్లో స్పోర్ట్స్ మీట్

### ఎన్టీఆర్ విద్యాసంస్థల డీన్ రామారావు




**మొయినాబాద్ అక్టోబర్ 30 (జనంసాక్షి) :** విద్యార్థులకు శరీర మానసికంగా ఉల్లాసంగా ఉండేందుకు ఎన్టీఆర్ విద్యాసం స్థల్లో ప్రతి సంవత్సరం క్రీడల పోటీలను నిర్వహించడం జరుగుతుందని గండిపేట్ కుటీరం ఎన్టీఆర్ విద్యాసంస్థ డీన్ రామారావు పేర్కొన్నారు. గురువారము హిమైత్ నగర్ గండిపేట్ కుటీరంలోని విద్యాసంస్థల్లో నేటి నుంచి జరిగే క్రీడల పోటీలకు సంబంధించిన పోస్టర్ను ఆయన విడుదల చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఎన్టీఆ ర్ విద్యాసంస్థల్లో ఈ సంవత్సరం నవంబర్ 1 నుంచి మూడో తేదీ వరకు వివిధ క్రీడల పోటీలను ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలతో పాటు ఇంటర్ డిగ్రీ చదువుతున్న విద్యా ర్థులకు ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు జిల్లా స్థాయి లో దాదాపు 80 పాఠశాలలకు ఆహ్వాన పత్రికలు పంపించడం జరిగిందని తెలిపారు. ఇందులో 50 పాఠశాలల పైగానే రెండు వేల మంది విద్యార్థులు పాల్గొనే అవకాశం ఉందని అన్నారు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఏర్పాటులో నిర్వహించడం జరిగిందని తెలిపారు ముఖ్యంగా విద్యార్థులకు క్రీడా పోటీలలో కబడ్డీ రన్నింగ్ కోకో పెయింటింగ్ మెహేంది వాగ్ రన్నింగ్ ప్రాసరచన పోటీలు తోపాటు ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు ప్రత్యేకంగా డ్రగ్స్ పై కాంపిటేషన్ నిర్వ హించడం జరుగుతుం దని తెలిపారు యువత దేశంలో ఎటువైపు ప్రయా ణిస్తుంది అనే దానిపై హౌ టు మేక్ అనే అంశంపై విద్యార్థులకు ప్రత్యేకంగా డ్రగ్స్ చెడ అలవాట్ల కు దూరంగా ఉండే విధంగా ఈ అంశంలో తీసుకొని కాంపిటీషన్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్పోర్ట్స్ అండ్ మీట్ కార్యక్రమాలను నవంబర్ ఒకటో తేదీ శుక్రవారం ఉదయం ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ చైర్మన్ నారా భువనేశ్వరి. సీఈవో రాజేంద్ర కుమార్. గోపి. పాల్గొని ప్రారంభిం చనున్నట్లు సూచించారు అన్ని విద్యాసంస్థల అన్ని విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని విద్యార్థులకు ఆ విద్యా సంస్థల యజమా నులు ప్రిన్సిపల్ అధ్యాపకులు పీటీలు కృషి చేస్తే విద్యార్థుల భవిష్యత్తుకు విద్యుత్‌తో పాటు క్రీడల్లో రాణించిన వారు అవుతారని కోరారు ఈ కార్యక్ర మాన్ని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు కార్యక్రమ ంలో విద్యా సంస్థల. విద్యాసంస్థల డైరెక్టర్ వెంకటేశ్వర్లు ప్రిన్సిపల్ ఎస్‌జె రెడ్డి ఏవో సురేష్ వైస్ ప్రిన్సిపాల్ నర్సింలు మట్టయ్య పిఈటిలు అధ్యాపకులు పాల్గొన్నారు.

## అవినాష్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ "స్నాతకోత్సవ్ 2025"

### ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుక




**హైదరాబాద్, అక్టోబర్ 30 (జనంసాక్షి):** వాణిజ్యం, నిర్వహణ విద్యలో ప్రముఖ పేరున్న అవినాష్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ (ఏజీఐ), తన వార్షిక గ్రాడ్యుయేషన్ వేడుక, "స్నాతకోత్సవ్ 2025,"ను హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహించింది. ఈ కార్యక్రమం 2022-2025 గ్రాడ్యుయే షన్ బ్యాచ్, అధ్యాపకులు, కుటుంబాలకు గర్వకారణంగా నిలిచింది. 2013లో స్థాపించబడిన అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ 12 బ్రాంచ్‌ల నెట్‌వర్క్‌గా అభివృద్ధి చెందింది. 750o అధ్యాపకులు, సిబ్బంది బృందంతో 20,000 కంటే ఎక్కువ మంది విద్యార్థులకు సేవలు అందిస్తోంది. ఈ సంస్థ బీకాం, బీబీఏ, ఎంఈసీ/సీఈసీలో విస్తృత శ్రేణి ప్రోగ్రామ్‌లను, సీఏ, సీఎంఏ, ఏసీసీఏ వంటి ప్రొఫెషనల్ సర్టిఫికేషన్‌లను అందిస్తుంది. ఏజీఐ ఛైర్మన్ డాక్టర్ అవినాష్ బ్రహ్మదేవర ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. గ్రాడ్యుయేట్లు పట్టుదల, ఆవిష్కరణ, సమగ్రతతో నాయకత్వం వహించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీఎంఏ ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ గడ్డం నరేష్ రెడ్డి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. శాఖలు, రంగాలలో టాపర్లకు బంగారు పతకాలు ప్రదానం చేశారు. కె. మేఘవర్ష రెడ్డి (ఎల్‌బినగర్) ఓవరాల్ టాపర్ అవార్డు అందుకున్నారు. తరువాత ప్రొద్దుటూరి తనుశ్రీ శాలిని (సికింద్రాబాద్), మేఘనా సర్దివాల్ (హిమాయత్‌నగర్) ఉన్నారు. 2,000 మందికి పైగా గ్రాడ్యుయేట్లు తమ వృత్తిపరమైన ప్రయాణాలలోకి అడుగుపెట్టడంతో వేడుక ముగిసింది, నైతిక మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న వాణిజ్య నిపుణులను పెంపొందించడంలో ఏజీఐ నిబద్ధతను పునరుద్ఘాటించింది.

## కర్నూలు బస్సు దగ్ధం ఘటనలో 'సూర్య'ది స్ఫూర్తిదాయక పాత్ర... ఉప్పలపాటి



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 30 (జనంసాక్షి) :** హైదరాబాద్ నుంచి బెంగుళూరు వెళ్తున్న వోల్వో బస్ కర్నూల్ వద్ద ఈనెల 24వ తేదీన శుక్రవారం తెల్లవారు జామున దగ్ధం అయిన దుర్ఘటన ప్రమాదంలో గాయపడిన మియాపూర్ డివిజన్ పరిధి ప్రజాషెల్టర్ అపార్ట్మెంట్స్ నివాసి ఐన సూర్యను స్థానిక నాయకులు అపార్ట్మెంట్స్ అసోసియేషన్ సభ్యులతో కలసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ సూర్య ఆరోగ్య విషయాన్ని, ప్రమాద ఘటనకు సంబంధించిన ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ బస్ ప్రమాదంలో గాయపడిన సూర్యను స్థానిక నాయకులతో కలిసి పరామర్శించడం జరిగిందని, ప్రమాద సమయంలో సూర్య తనకు గాయాలు అయినా తోటి వారి విషయంలో స్ఫూర్తిదాయకమైన పాత్రను నిర్వహించి పలువురిని కాపాడడం జరిగిందని, సూర్య సాహసోపేత ఆలోచనను కార్పొరేటర్ ఉప్పలపాటి ప్రత్యేకంగా అభినందించారు. బస్సు ప్రమాదంలో చిక్కుకున్న వారిని రక్షించే సమయంలో తన రెండు కళ్ళకు గాయాలు కావడం జరిగిందని అని, త్వరగా కోలుకోవడానికి మెరుగైన వైద్యుల ద్వారా సరైన వైద్యం తీసుకోవాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ సూచించారు. ప్రభుత్వం తరుపున సూర్యకు కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని, మనోధైర్యం కలిగి ఉండాలని సూర్యకు కార్పొరేటర్ సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రతాప్ రెడ్డి, దామోదర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, కాసర్ల శ్రీనివాస్, గోపాల కృష్ణ, శివారెడ్డి, శంకర్, శివయ్య, శివముదిరాజ్, రాయుడు, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి : బుస్స చంద్రయ్య



**బొంరాస్ పేట/ దుద్యాల,అక్టోబర్ 30 (జనంసాక్షి):** పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కాలేజీల బందుకు పిలుపునిచ్చింది. దీంతో దుద్యాల మండలం లో సీపీఎం జిల్లా నేత బుస్స చంద్రయ్యను పోలీసులు గురువారం ముం దస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వం విద్యార్థులకు నిధు లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## పేద ప్రజలను ఆదుకునేందుకు యూత్ ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం అభినందనీయం

### ఉస్మానియా యూనివర్సిటీలా విద్యార్థి నరసింహ గౌడ్



**బొంరాస్ పేట, అక్టోబర్ 30 (జనంసాక్షి):** పేద ప్రజలను ఆదుకునేందుకు యూత్ ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం అభినం దనీయమని ఉస్మానియా యూనివర్సిటీలా కళాశాల విద్యార్థి నరసింహ గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బురాన్పూర్ గ్రామంలో యూత్ ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థ వారు ముగ్గురు వృద్ధులకు వీల్ చైర్స్ పంపిణీ చేశారు. యూత్ ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థకు గ్రామస్తులు మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి,వెంకటయ్య గౌడ్,బందప్ప, గౌడ్,రాములు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు డు మేరాజ్ తదితరులు ఉన్నారు.

# విద్యా సంస్థల బంద్ విజయవంతం

- శేరిలింగంపల్లిలో జూనియర్, డిగ్రీ కళాశాలల బంద్
- ఫీజు రియంబర్స్ మెంట్ అడిగితె కాలేజీలపై విజిలెన్స్ దాడులా...?
- పెండింగ్ ఫీజురీయంబర్స్ మెంట్స్ మరియు స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి... ఎస్ఎఫ్ఐ

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 30 (జనంసాక్షి) :** భారత విద్యార్థి సమాఖ్య(ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఇచ్చిన పిలుపుమేరకు శేర్లింగంపల్లిలో కళాశాలల బంద్ విజయవంత ంగా జరిగింది. ఈ మేరకు శేరిలింగంపల్లి జూనియర్ కళాశాల మరియు డిగ్రీ కళాశాలలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం మూసి వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ అఖిల భారత సహాయ కార్యదర్శి అతీక్ అహ్మద్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బాయికాడి శంకర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ ని విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయని అన్నారు. దీర్ఘకాలికంగా విద్యార్థులకు బకాయిలు విడుదల చేయకపోవడంతో తమ పై చదువులకోసం సర్టిఫికెట్స్ కోసం కళాశాలల యాజమాన్యాల దగ్గరికి వెళితే ఫీజులు కడితే తప్ప సర్టిఫికెట్స్ ఇవ్వలేము అంటున్న దారుణమైన పరిస్థితి నెలకొందన్నారు. పెండింగ్ లోవున్న స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్ మెంట్ ని వెంటనే విడుదల చేయండి అని అడుగుతే సదరు కళాశాలపై విజిలెన్స్ దాడులు అని బెదిరింపులకు పాల్పడుతుండడం దుర్మార్గమన్నారు. ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు ఏండ్లు కావొస్తున్నప్పటికీ విద్యార్థులకు ఇవ్వాల్సిన 8వేల కోట్ల రూపాయలకుపైగా స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ ఇప్పటికీ విడుదల చేయకపోవడం సిగ్గు చేటన్నారు. ఒక పక్క ఆయా కళాశాలల యాజమాన్యాలు ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోతే క్లాసులు నడపకుండా తరగతులను బహిష్కరించాల్సిన కర్మ ఏర్పడిందన్నారు. తద్వారా విద్యార్థులు తమ విలువైన జీవితాన్ని, ఉన్నత విద్యా తరగతులను నష్టపోతున్నారని దుమ్మెత్తి పోశారు. కళాశాల ల యాజమాన్యాలు ఫీజులు కట్టమని ఒత్తిడి చేయకుండా ప్రభుత్వమే ప్రత్యేక చొరవ చూపించి విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్నా విద్యా వ్యవస్థపట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని అతీక్ అహ్మద్, బాయికాడి శంకర్ ఎద్దేవా చేశారు. ఒక పక్క తల్లి దండ్రులు ఫీజులు కట్టలేక, ప్రభుత్వం స్కాలర్ షిప్స్ విడుదల చేయక విద్యార్థులు తమ చదువులను మధ్యలోనే ఆపివేస్తు పార్ట్ టైమ్ జాబులు చేసుకుంటున్న దుర్గతి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో నెలకొందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో విద్యార్థులకు దాదాపు 750 కోట్ల రూపాయలు పెండింగ్ ఉన్నాయని, రేవంత్ రెడ్డి తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తప్పకుండా విద్యా రంగానికి పెద్దపీట వేస్తానని హామీని ఇచ్చి ఆచరణలోమాత్రం శూన్యం అన్నారు. నేటికీ విద్యా రంగానికి విద్యాశాఖ మంత్రి లేకుండా ప్రభుత్వాన్ని నడుపుతున్న తీరు చూస్తే విద్యా వ్యవస్యపట్ల రేవంత్ ధమని నీతి స్పష్టంగా గోచరిస్తుందన్నారు. ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను దఫదఫాలుగా విడుదల చేస్తామని, ఇందులో భాగంగా ముందుగా 12 వందల కోట్లు విడుదల చేస్తామనిచెప్పి మాట తప్పారని దుయ్యబట్టారు. ప్రభుత్వ పెద్దలది మాటలేతప్ప చేతల్లో చేసిందేమీ లేదన్నారు. రాస్తోరోకో లు బంద్ లు నిర్వహిస్తే బిక్షం వేసినట్టుగా 303 కోట్ల రూపాయల విడుదలకు ఆదేశాలు జారీ చేయడం బిక్షం వేసినట్టుగా ప్రభుత్వం బకాయిలు విడుదల చేస్తున్నతీరు కనిపిస్తుందన్నారు. ప్రభుత్వ ఇప్పటికైనా స్పందించి వెంటనే పెండింగ్ లో ఉన్న మొత్తం స్కాలర్ షిప్స్, ఫీజు రియాంబర్స్ మెంట్ విడుదల చేయాలని, లేని పక్షంలో అసెంబ్లీ ముట్టడి చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.




# నాలుగు దశాబ్దల తర్వాత మత్తడి పారిన వేల్జాల్ సహదేవమ్మ సముద్రం

- 45 ఏళ్లుగా ఎదురుచూస్తున్న ప్రజల చిరుకాల కోరిక
- నెరవేరిందన్న ఎమ్మెల్యే..
- చెరువుకు పూజలు చేసిన స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి..

**తలకొండపల్లి అక్టోబర్ 30(జనంసాక్షి):** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో ప్రసిద్ధి చెందిన సహదేవి సముద్రం చెరువు 45 ఏళ్ల తరువాత అలుగు పారడంతో గురువారం గంగమ్మ తల్లికి వేద పండితులు జి.నరసింహయ్య శాస్త్రి, జి.శ్రీనివాసమూర్తి,ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక పూజలు చేసి,సహదేవమ్మ మాతకు చీర,సారే,గాజులు సమర్పించారు.తదనంతరం అలుగు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..45 సంవత్సరాల తర్వాత సహదేవమ్మ సముద్రం అలుగు పారడం సంతోషంగా ఉందన్నారు.కల్వకుర్తి నియోజకవర్గంలోనే అతిపెద్ద చెరువు సహదేవమ్మ సముద్రం అని అన్నారు.చెరువు నిండడంతో ఈ చుట్టుపక్క గ్రామాలలో భూగర్భ జలాలు పెరిగి బోరు బావులు ద్వారా వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని ఆకాంక్షించారు.రంగారెడ్డి,నాగర్ కర్నూల్,మహబూబ్ నగర్ జిల్లాల ప్రజలు 45 ఏళ్లుగా చెరువు అలుగు పారడం కోసం ఎదురుచూస్తున్న ప్రజల చిరకాల కోరిక నెరవేరిందని ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యటా నరసింహ,డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి,తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి,లు జి.శ్రీనివాసమూర్తి,ఏం.అంబాజీ,మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ.అంజయ్య గౌడ్,మాజీ సింగల్ విండో డైరెక్టర్ భూపాల్ రెడ్డి,మాజీ సర్పంచులు జైపాల్ రెడ్డి,రమేష్ యాదవ్,మాజీ ఉప సర్పంచ్,లు బి.నర్సింలు,అజీజ్,భీసా శ్రీనివాస్ రెడ్డి,తడిసిన ప్రదీప్ రెడ్డి,రవి కిరణ్ రెడ్డి,విష్ణు గౌడ్,అశోక్ బాబు,వెంకట్ రెడ్డి,కృష్ణయ్య గౌడ్,లింగం యాదవ్,ఎండి.యూసుఫ్,వద్దే రాజు,యాదయ్య, శ్రీనివాస్ గౌడ్,టి.భాస్కర్,సి.రవి,జాజాల నరేష్,దుడ్డు మల్లేష్, పాల్గొన్నారు.



# పరిగి పట్టణంలో బంద్ విజయవంతం

- పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి

**పరిగి అక్టోబర్ 30 (జనంసాక్షి):** ఈరోజు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పరిగి పట్టణంలో విద్యా సంస్థల బంద్ విజయవంతం చేయడం జరిగింది ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్ పరిగి నియోజకవర్గం నాయకులు శివ, అరుణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఈరోజు పరిగి పట్టణంలో ఉన్న డిగ్రీ పీజీ ఇంటర్మీడియట్ కాలేజీలను బందు చేయడం జరిగిందన్నారు ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్లను ఫీజు రియంబర్స్మెంట్ లను వెంటనే విడుదల చేయాలని అన్నారు కళాశాలలో కోర్సు అయిపోయిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండ యజమాన్యం విద్యార్థులను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ శివ, అరుణ్, రియాజ్ ,రెహాన్, షోయిన్,సమీర్ ,షాహిద్ తల్హా ,ఇర్ఫాన్ ,వంశీ తదితరులు పాల్గొన్నారు.




# ముస్కీ చెరువు అభివృద్ధికి

## కాలనీవాసుల సమావేశం



**రాజేంద్రనగర్,అక్టోబర్ 30 (జనంసాక్షి):** ముస్కీ చెరువు అభివృద్ధి కి హైడ్రా కమిషనర్ రంగనాథ్ అధ్యక్షతన చెరువు పరిసర కాలనీల నివాసులు, రైతులు, దేవాలయ కమిటీ సభ్యులు, ఇరిగేషన్ అధికారులు, తత్వా సంస్థ ప్రతినిధులతో సమావేశం జరిగింది. కమిషనర్ వచ్చే వారం లోపల ప్రభుత్వ భూముల సర్వే పూర్తి చేసి, ఆక్రమణలను తొలగిస్తామని హామీ ఇచ్చారు. తత్వా సంస్థ వెంటనే చెరువు అందంగా తీర్చిదిద్దడం, బండ్ బలోపేత పనులు ప్రారంభించనుంది. ఎఫ్టిఎల్ పరిధిలోని భూములకు పరిహారం ఇచ్చి, మొత్తం 60 ఎకరాల చెరువును పునరుద్ధరించనున్నారు.ఈ చర్యలతో వర్షపు నీటి నిల్వలు పెరగడం, భూగర్భ జలాల అభివృద్ధి, గాలి నాణ్యత మెరుగుపడడం వంటి ప్రయోజనాలు కలుగనున్నాయి.ఈ కార్యక్రమంలో హాల్‌మార్క్ వికినియా నివాసులు గౌతమ్, లింగరాజు, రవీంద్ర చారి, రైతులు బట్ట సత్యనారాయణ, బట్ట రాజు, ఇరిగేషన్ డీఈ రమాదేవి, ఏఈ నరేంద్ర, తత్వా సంస్థ రాకేష్ పాల్గొన్నారు.

# ఒక్క సీసీ కెమెరా 100 మంది

## పోలీసులతో సమానం

- సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పించిన ఎస్సై బాల వెంకట రమణ



**బొంరాస్ పేట, అక్టోబర్ 30 (జనంసాక్షి):** గ్రామాలలో సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని బొంరాస్ పేట ఎస్సై బాల వెంకట రమణ అన్నారు.గురువారం రాత్రి మండల పరిధిలోని దుప్చర్ల గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు అవగాహన కల్పించారు.సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం వల్ల గ్రామంలో దొంగతనాలు,చోరీలను గుర్తించేందుకు వీలవుతుందన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులు ప్రణాళికతో చదివి మంచి ఫలితాలు సాధించాలి

- ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి
- దుద్యాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ



**బొంరాస్ పేట/ దుద్యాల అక్టోబర్ 30 (జనంసాక్షి):** 10వ తరగతి విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని ట్రైని కలెక్టర్ హర్ష చౌదరి అన్నారు. గురువారం దుద్యాల మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనము చేశారు. విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన భోజనాన్ని అందించాలని ఆదేశి ంచారు.అనంతరం తరగతి గదిలో 10వ తరగతి విద్యార్థులతో ము ఖాముఖిగా మాట్లాడారు.ఆయన వెంట తహసిల్దార్ కిషన్ నాయక్, మండలవిద్యాధికారి విజయరామారావుఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జనంసాక్షి

# వరి మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

### కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి అక్టోబర్ 30(జనంసాక్షి):** సకాలంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్విని యోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం తలకొండపల్లి మండలంలోని పడకల్ గ్రామం లో వరి,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,వ్యవసాయ అధికారులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ..్రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలు వరి రూ,2380,మొక్కజొన్న,కు రూ,2400 మద్దతు ధర లభిస్తుందని అన్నారు.కావున రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు.అనంతరం మొంథా తుఫాన్ అకాల వర్షానికి దెబ్బతిన్న వరి,పత్తి పంటలను పరిశీలించారు.పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందేటట్లు చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ ఏడిఏ శోభారాణి, పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,మండల వ్యవసాయ అధికారిని రేణుక చక్రవర్తిని,సింగల్ విండో డైరెక్టర్ యాదమ్మ,ఏఎంసి డైరెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకుర్ ప్రభాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు రమాదేవి,పీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ,గూడూరు శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచులు కడమోని శ్రీశైలం,రమేష్ యాదవ్,జైపాల్ రెడ్డి,పిఎసిఎస్ సీఈవో ప్రతాప్ రెడ్డి,గ్రామస్తులు జగ్గారెడ్డి, గౌస్, పెద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

# హలో దళిత-ఛలో హైదరాబాద్

- నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపు...
- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ



**తలకొండపల్లి అక్టోబర్ 30(జనంసాక్షి):** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి పైన దాడి జరిగి నేటికీ 20 రోజుల పైగా అవుతున్న ఇంత వరకు అరెస్టు ఎందుకు చెయ్యడం లేదని పాలక ప్రభుత్వాలను ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు.గురువారం తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని,అందుకు ప్రతి దళిత బిడ్డలందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు.ఈ దాడి చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడి కాదు యావత్తు న్యాయ వ్యవస్థ దళిత సమాజంపై జరిగిన దాడిగా భావించాలన్నారు.అన్నిటికన్నా భారత రాజ్యాంగ మీద దాడి జరుగుతుంది.ఈ ఇలాంటి ఘటన పునరావతం కాకుండా చూడాలని,తక్షణమే ఢిల్లీ ప్రభుత్వం రాకేష్ కిషోర్ అరెస్టు చేయాలని నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనకు తలకొండపల్లి మండలంలో,అన్ని గ్రామాల నుంచి బస్సులను ఏర్పాటు చేసుకొని హైదరాబాద్ తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తుడుం శ్రీనివాస్ మాదిగ,మండల కార్యదర్శి మార్కండెయ్య మాదిగ, వద్దే రాజు,బాల్ చెన్నయ్య, మస్కా వెంకటయ్య, జంగయ్య, దుళ్ళ శ్రీశైలం, దుబ్బ గణేష్,పుల్జాల సుల్తాన్,వద్దే సాయి,తుడుం సుల్తాన్, పరమేష్, సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చేయూతనందించేందుకు

# మైత్రి సేవా ఫౌండేషన్ ట్రస్ట్ నిర్ణయం



**బొంరాస్ పేట,అక్టోబర్ 30 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-98వ సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఏకమై ఇటీవల మైత్రి సేవా ఫౌండేషన్ ట్రస్టు ఏర్పాటు చేసుకున్నారు.ట్రస్ట్ తరఫున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించారు.మొట్టమొదటిసారిగా తాము చదివిన పూర్వ పాఠశాల విద్యార్థులకు ప్రతి తరగతి నుండి ముగ్గురిని ఎంపిక చేసి మొదటి బహుమతిగా రూ.1,500,రెండవ బహుమతిగా రూ.1,000,మూడవ బహుమతిగా రూ.500 చొప్పున 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు అందించాలని గురువారం మండల విద్యాధికారి హరిలాల్‌ను కలిసి మొత్తం రూ.15,000 అందజేశారు.ఈ కార్యక్రమం లో ట్రస్ట్ ఫౌండేషన్ చైర్మన్ ఆలమయ్య నాయుడు,వైస్ చైర్మన్ తిరుపతయ్య,ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి,మల్లేష్,శ్రీనివాస్,సీఆర్పీ సోమ్లా నాయక్,స్థానిక జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలనలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

### మోరంగపల్లి గ్రామంలో జోరుగా సాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు

### మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు,

**మోమిన్ పేట అక్టోబర్ 30 ( జనం సాక్షి)** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు అన్నారు. గురువారంమీడియాతో మాట్లాడుతూ, మోరంగపల్లి గ్రామానికి మొత్తం 39 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, 2 2ఇండ్లకు ప్రోసిడింగ్ అందజేశామని కొన్ని ఇండ్లు బేస్మెంట్ లెవెల్ వరకు వచ్చేయని అన్నారు. కొన్ని ఇండ్లకు లెంత్ బీమ్ వరకు వచ్చాయని, కొన్ని ఇండ్లకు ముగ్గులు వేశారని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నార ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తున్నారని అన్నారు. ఇండ్ల నిర్మాణాలు బేస్మిట్ లెవెల్ వరకు వచ్చాయని అన్నారు. ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడంతో పాటు, ప్రజా సంక్షేమం కోసం ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో వికారాబాద్ నియోజకవర్గ మరింత అభివృద్ధి చెందుతుందని కొనియాడారు. స్పీకర్ సహకారంతో మండలంలోని అన్ని గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటామని అన్నారు.

# 45 ఏండ్ల కళ నెరవేర్చిన వరుణదేవుడు

### పరవళ్ళు తొక్కుతున్న వెల్జాల్ సహాదేవి సముద్రం

**కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో అత్యంత పెద్దదైన సహాదేవి సముద్రం మొంథా తుఫాన్ కారణంగా మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో ఒక్కసారిగా పరవళ్ళు తొక్కుతుంది.నాలుగున్నర దశాబ్దాల తర్వాత కడుపు నింపుకున్న సహాదేవి సముద్రం.ఎన్నో ఏళ్ల వేసిన ఉదయం..సమస్త ప్రజల కల సహకారమైన వేళ,సహదేవ సముద్రం తన గడపను దాటుతూ చిరునవ్వులు చిందిస్తూ మత్తడి పారుతుంది.ఈ వాటర్ ఫాల్స్ అందాలను చూడడానికి సందర్శకులు,పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు తండోపతండాలుగా తరలి వస్తున్నారు.వెల్జాల్ అంటే గుట్టపై వేదాద్రి ఇటు సహాదేవి సముద్రం మధ్యలో గోవిందరాజుల స్వామి..సహాదేవి సముద్రం చెరువు తన చరిత్రను ఈ తరానికి చూపడం కోసం 45 ఏళ్ల కాలం తర్వాత మత్తడి పారింది.ఈ పరిసర ప్రాంత గ్రామాల ప్రజల చిరుకాల కోరిక నెరవేరిన సందర్భం మర్చిపోలేని గొప్ప అనుభూతిని మిగిల్చింది.ఇలా చెప్పుకుంటుపోతే మాటలు వర్ణించడానికి లేవు..నేటి తరమా ఆస్వాదించు,ఆనందించు తిలకించు..ఇంతకన్నా గొప్ప రోజు ఇంకేం రాదేమో,వచ్చినా వర్షంతో కాకుండా ప్రాజెక్టుల కాలువల ద్వారా నింపుతారేమో,వరుణ దేవుని సహకారంతో ఈ ప్రాంత ప్రజలందరికీ కళ సహకారమైంధి..దీంతో ఈ ప్రాంత ప్రజలు గంగమ్మ తల్లికి పసుపు,కుంకుమ, పూలు,చీరా,సారెలతో మంగళ హారతులు ఇచ్చి పూజలు చేసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు.**

**తలకొండపల్లి అక్టోబర్ 30(జనంసాక్షి):**

